# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

రీజినల్ మేనేజర్ వారి కార్యాలయం,

1)/2016-RM/GNT

గుంటూరు,ది.28.06.16.

## ఉద్యోగ ప్రకటన

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. గుంటూరు రీజియన్ నందు రెగ్యులర్ ప్రాతిపదికన ఈ దిగువ తెలుపబడిన SC/ST బ్యాక్ లాగ్ ఉద్యోగముల నియమానికి అర్హత గల SC/ST అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

| క్రమ సంఖ్య | ఉద్యోగము | ఖాళీల సంఖ్య | కేటగిరి |
|---|---|---|---|
| 1. | మెకానిక్ | 1 | ఎస్.టి(జనరల్)-1 |
| 2. | టైరు మెకానిక్ | 1 | ఎస్.సి(జనరల్)-1 |
| 3. | ఎలక్ట్రీషియన్ | 1 | ఎస్.సి(జనరల్)-1 |
| 4 | బ్లాక్ స్మిత్ | 1 | ఎస్.సి(జనరల్)-1 |
| 5 | శ్రామిక్స్ | 5 | ఎస్.సి(జనరల్)-4<br>ఎస్.టి(జనరల్)-1 |

**విద్యార్హతలు మరియు వయస్సు:**

**మెకానిక్ :** ITI మోటార్ మెకానిక్ ఉత్తీర్ణులు అయి ఉండి, వయస్సు . జూలై 1 నాటికి 18 సంవత్సములు పూర్తి అయి ఉండి, 35 సంవత్సముల లోపు ఉండవలెను (SC/ST అభ్యర్థులకు లకు యిచ్చు సడలింపు తో కలిపి)

**టైరు మెకానిక్ :** ITI మోటార్ మెకానిక్ ఉత్తీర్ణులు అయి ఉండి, టైరు షాపు నందు అనుభవం కలిగిఉండి, వయస్సు . జూలై 1 నాటికి 18 సంవత్సములు పూర్తి అయి ఉండి, 35 సంవత్సముల లోపు ఉండవలెను (SC/ST అభ్యర్థులకు యిచ్చు సడలింపు తో కలిపి)

**ఎలక్ట్రీషియన్ :** ITI ఎలక్ట్రికల్ తో పాటు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారిచే జారీ చేయబడిన వైర్మెన్ కంపటెన్సీ సర్టిఫికెట్ పొంది ఉండాలి. మరియు వయస్సు . జూలై 1 నాటికి 18 సంవత్సములు పూర్తి అయి ఉండి, 35 సంవత్సముల లోపు ఉండవలెను (SC/ST అభ్యర్థులకు యిచ్చు సడలింపు తో కలిపి).

**బ్లాక్ స్మిత్ :** ITI మోటార్ మెకానిక్ ఉత్తీర్ణులు అయి ఉండి, సంబదిత విభాగములో అనుభవం కలిగి ఉండి, వయస్సు . జూలై 1 నాటికి 18 సంవత్సములు పూర్తి అయి ఉండి, 35 సంవత్సముల లోపు ఉండవలెను (SC/ST అభ్యర్థులకు లకు యిచ్చు సడలింపు తో కలిపి).

**శ్రామిక్స్ :** డీజిల్ మెకానిక్/మోటార్ మెకానిక్ మరియు షీట్ మెటల్/MVBB/ఫిట్టర్ లలో ITI ట్రేడ్ సర్టిఫికెట్ కలిగి ఉండి మరియు వయస్సు , జూలై 1 నాటికి 18 సంవత్సములు పూర్తి అయి ఉండి, 35 సంవత్సముల లోపు ఉండవలెను (SC/ST అభ్యర్థులకు యిచ్చు సడలింపు తో కలిపి), CENTRE OF EXCELLENCE సర్టిఫికెట్ పొందినవారు కుడా అర్హులు.\

స్థానిక అభ్యర్థులు ఇప్పటి వరకు గత 7 సంవత్సరాల కాలానికి తక్కువ కాకుండా తప్పనిసరిగా స్థానిక ప్రాంతానికి చెందిన వారై ఉండాలి.

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అనగా కంబైండ్ మెరిట్ పైన స్థానికేతురులకు మరియు స్థానికులకు 20% మరియు 80% అమలుచేయబడుతుంది.

**జీతం శ్రేణి:**

మెకానిక్ గ్రేడ్-2, టైర్ మెకానిక్ గ్రేడ్-2, బ్లాక్ స్మిత్ గ్రేడ్—2: 13000-390-16900-430-21200-450-25700-470-30400-490-34320.

ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -I-13700-420-17900-450-22400-480-27200-490-32100-510—36180.

శ్రామిక్: 10820-330-14120-360-17720-380-21520-390-25420-410-28700

**దరఖాస్తుల అమ్మకం :**

a) ది.08.07.16 నుండి ది.25.07.16 వరకు పై న తెలపబడిన ఉద్యోగముల కొరకు దరఖాస్తు ఫారములు గుంటూరు జిల్లా లోని అన్ని డిపో మేనేజర్ ల కార్యాలయం ల లో అన్ని పనిదినములలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు అమ్మబడును. అభ్యర్థులు రూ.100/- చెల్లించి నిర్ణీత మైన దరఖాస్తు ఫారములు ను పొందవచ్చును.

b) ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ల వద్ద తమ పేర్లను నమోదు చేసుకొని ఉండి సదరు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ల ద్వారా ఈ ఉద్యోగములకు స్పాన్ సర్ చేయబడిన వారు కూడా రూ.100/- చెల్లించి నిర్ణీత మైన దరఖాస్తులు కొనుగోలు చేసి అవసరమైన అన్ని సర్టిఫికేట్ ప్రతులను జత పరిచి దరఖాస్తు చేయవలెను.

c) బయట ఏజెన్సీ ల నుండి కొనుగోలు చేసిన లేదా జిరాక్స్ తీసిన దరఖాస్తులు అంగీకరించ బడవు.

d) ఒక అభ్యర్థి ఒక దరఖాస్తు కంటే ఎక్కువ దాఖలు చేయరాదు.

**(1) దరఖాస్తు తో పాటు జత చేయవలసిన సర్టిఫికేట్ ల జిరాక్స్ కాపీలు:**

a) విద్యార్హతలు మరియు వయస్సు సర్టిఫికేట్.

b) కుల ధృవీకరణ పత్రము పెర్మినేంట్ సర్టిఫికేట్ లేదా ఆరు నెలల లోపు సంబంధిత రెవిన్యూ అధికారి (ఎం.ఆర్.ఓ/ఆర్.డి.ఓ) చే జారీ చేయబడినది.

c) మాజీ సైనిక ఉద్యోగుల విషయం లో డిశ్చార్జ్ సర్టిఫికెట్

d) ఇటీవల తీసిన రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు.

e) 20 x 10 సెంటి మీటర్ల సైజు రెండు స్వంత చిరునామా కవర్లు.

f) ఇప్పటి వరకు గత 7 సంవత్సరాలకు తగ్గని కాలానికి సంబంధించిన నివాస ధృవీకరణ పత్రము. (ఎం.ఆర్.ఓ/వి.ఆర్.ఓ చే జారీ చేయబడినది.)

గమనిక : పై డాక్యుమెంట్ లు / సర్టిఫికేట్ లు ధ్రువీకరించిన జిరాక్స్ కాపీ లను మాత్రమే జత పరచ వలెను, ఒరిజినల్ డాక్యుమెంట్ లు / సర్టిఫికెట్ లు ఇంటర్వ్యూ సమయం లో తప్పక చూపవలెను.

**(2) దరఖాస్తులు దాఖలు చేయుటకు చివరి తేది:** పూర్తి చేయబడిన దరఖాస్తులను,దరఖాస్తు కొనుగోలు చేయబడిన డిపో మేనేజర్ వారి కార్యాలయం లోనే దాఖలు చేయాలి. దాఖలు చివరి తేది: ది.25.07.2016 సాయంత్రం 05.00 గంటల లోపు మాత్రమే.

**(3) జనరల్:**

a) ఎంపికైన అభ్యర్థులకు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. చే నిర్దేశించబడిన మెడికల్ ఫిట్నెస్ పరీక్ష చేయబడును. ఫిట్నెస్ ఉన్న అభ్యర్థులు తమ స్వంత ఖర్చుల పై శిక్షణ కు హాజరు అవ్వాలి.

b) ఎంపికైన అభ్యర్థుల సేవలు నియామక రీజియన్ లో ఉపయోగించ బడును. అయితే అత్యవసర పరిస్థితి ల లో వారు ఇతర రీజియన్ లో కూడా పని చేయుటకు సంసిద్ధులై ఉండాలి.

గమనిక: ఎ.పి.ఎస్.ఆర్.టి.సి వారు ఎలాంటి కారణము చూపకనే ఈ నియామకములను ఏ సమయం లో నైనా వాయిదా వేయుటకు/రద్దు చేయుటకు అవసరమైన మేరకు తగిన చర్య తీసుకొనుటకు హక్కు కలిగి ఉన్నారు.

రీజనల్ మేనేజర్,

**ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.:: గుంటూరు రీజియన్**

# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

నెం.1/684(1)/2016-RM/GNT

రీజినల్ మేనేజర్ వారి కార్యాలయం,

గుంటూరు,ది.28.06.16.

## ఉద్యోగ ప్రకటన

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. గుంటూరు రీజియన్ లో డ్రైవర్ ఉద్యోగములకు కాంట్రాక్టు ప్రాతిపదికన నెలకు రూ.13,700/- లు కన్సాలిడేటెడ్ వేతనంతో నియామకానికి SC/ST మహిళా అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

**(1) ఉద్యోగముల ఖాళీల సంఖ్య : 196 (SC-139,ST-57)**

గమనిక : పైన తెలిపిన ఉద్యోగముల సంఖ్య తాత్కాలికము మాత్రమే.(పెరగ వచ్చు/తగ్గ వచ్చు)

**(2) డ్రైవర్ ఉద్యోగమునకు అర్హతా ప్రమాణాలు:**

a) దరఖాస్తు చేయు నాటికి హెచ్.పి.ఎం.వి. మరియు హెచ్.జి.వి. లేదా హెచ్.టి.వి. నడుపుటకు అర్హత లైసెన్స్ సర్వీస్ 18 నెలలకు తక్కువ కాకుండా ఉండాలి. మరియు లైసెన్స్ చెల్లుబాటు లో ఉండాలి.

b) ఎత్తు 160 సెం.మీ ల కంటే తక్కువ ఉండరాదు.

c) ప్రాంతీయ బాష తెలుగు లేదా ఉర్దూ చదువుట మరియు వ్రాయుట వచ్చి ఉండాలి.

d) 01.07.2016 నాటికి 22 సంవత్సరాల వయస్సు కన్నా ఎక్కువ మరియు 45 సంవత్సరాల వయస్సు కన్నా తక్కువ ఉండాలి.

e) స్థానిక అభ్యర్థులు ఇప్పటి వరకు గత 7 సంవత్సరాల కాలానికి తక్కువ కాకుండా తప్పనిసరిగా స్థానిక ప్రాంతానికి చెందిన వారై ఉండాలి.

f) రాష్ట్ర ప్రభుత్వఉత్తర్వు ల ప్రకారం అనగా కంబైండ్ మెరిట్ పైన స్థానికేతరులుకు మరియు స్థానికులకు 20% మరియు 80%అమలు చేయబడుతుంది.

g) డ్రైవర్ ఉద్యోగములుకు దరఖాస్తు చేసుకొనుటకు వికలాంగులు అర్హులు కారు.

**(3) దరఖాస్తుల అమ్మకం :**

a) ది.08.07.16 నుండి ది.25.07.16 వరకు డ్రైవర్ ఉద్యోగములకొరకు దరఖాస్తు ఫారములు గుంటూరు జిల్లా లోని అన్ని డిపో మేనేజర్ ల కార్యాలయం ల లో అన్ని పనిదినములలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు అమ్మబడును. అభ్యర్థులు రూ.100/- చెల్లించి నిర్ణీత మైన దరఖాస్తు ఫారములు ను పొందవచ్చును.

b) ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ల వద్ద తమ పేర్లను నమోదు చేసుకొని ఉండి సదరు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ల ద్వారా ఈ ఉద్యోగములకు స్పాన్ సర్ చేయబడిన వారు కూడా రూ.100/- చెల్లించి నిర్ణీత మైన దరఖాస్తులు కొనుగోలు చేసి అవసరమైన అన్ని సర్టిఫికేట్ ప్రతులను జత పరిచి దరఖాస్తు చేయవలెను.

c) బయట ఏజెన్సీ ల నుండి కొనుగోలు చేసిన లేదా జిరాక్స్ తీసిన దరఖాస్తులు అంగీకరించ బడవు.

d) ఒక అభ్యర్థి ఒక దరఖాస్తు కంటే ఎక్కువ దాఖలు చేయరాదు.

**(4) దరఖాస్తు తో పాటు జత చేయవలసిన సర్టిఫికేట్ ల జిరాక్స్ కాపీలు:**

a) విద్యార్హతలు మరియు వయస్సు సర్టిఫికేట్.

b) కుల ధృవీకరణ పత్రము పర్మినెంట్ సర్టిఫికేట్ లేదా ఆరు నెలల లోపు సంబంధిత రెవిన్యూ అధికారి (ఎం.ఆర్.ఓ/ఆర్.డి.ఓ) చే జారీ చేయబడినది.

c) మాజీ సైనిక ఉద్యోగుల విషయం లో డిశ్చార్జ్ సర్టిఫికేట్

d) ఇటీవల తీసిన రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు.

e) 20 x 10 సెంటి మీటర్ల సైజు రెండు స్వంత చిరునామా కవర్లు.

f) ఇప్పటి వరకు గత 7 సంవత్సరాలకు తగ్గని కాలానికి సంబంధించిన నివాస ధృవీకరణ పత్రము. (ఎం.ఆర్.ఓ/వి.ఆర్.ఓ చే జారీ చేయబడినది.)

g) డ్రైవింగ్ లైసెన్స్ పూర్తి వివరములు తెలుపు పత్రము.(అన్ని ఎండార్స్మెంట్స్ మరియు అన్ని రెన్యువల్ లు చూపేలా) ఆర్.టి.ఓ ఆఫీస్ నుండి తీసుకొన్న పత్రము.

గమనిక : పై డాక్యుమెంట్ లు / సర్టిఫికేట్ లు ధ్రువీకరించిన జిరాక్స్ కాపీ లను మాత్రమే జత పరచ వలెను, ఒరిజినల్ డాక్యుమెంట్ లు / సర్టిఫికేట్ లు ఇంటర్వ్యూ సమయం లో తప్పక చూపవలెను.

**(5) <u>దరఖాస్తులు దాఖలు చేయుటకు చివరి తేది:</u> పూర్తి చేయబడిన దరఖాస్తులను,దరఖాస్తు కొనుగోలు చేయబడిన డిపో మేనేజర్ వారి కార్యాలయం లోనే దాఖలు చేయాలి. దాఖలు చివరి తేది: ది.25.07.2016 సాయంత్రం 05.00 గంటల లోపు మాత్రమే.**

**(6) <u>డ్రైవర్ పోస్ట్ నకు ఎంపిక విధానము</u> :**

దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థుల డ్రైవింగ్ లైసెన్స్, కుల ధృవీకరణ పత్రము,విద్యార్హతలు,ఎత్తు,వయస్సు ధృవీకరణ,నివాస ధృవీకరణ మొదలగు అంశముల కు సంబంధించిన వివరాలకు ఇంటర్వ్యూ సమయమున స్క్రూటినీ కమిటి పరిశీలిస్తుంది. తదుపరి అర్హత కలిగిన అభ్యర్థులందరికీ డ్రైవింగ్ పరీక్ష నిర్వహించి అందులోపొందే మార్కుల ప్రాతిపదికన రిజర్వేషన్ లు పాటిస్తూ తుది ఎంపిక జరుగుతుంది.

**(7) <u>జనరల్</u>:**

a) ఎంపికైన అభ్యర్థులకు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. చే నిర్దేశించబడిన మెడికల్ ఫిట్నెస్ పరీక్ష చేయబడును. ఫిట్నెస్ ఉన్న అభ్యర్థులుసెక్యూరిటీ డిపాజిట్ రూ.1000/- లు చెల్లించిన పిదప అభ్యర్థులు తమ స్వంత ఖర్చుల పై శిక్షణ కు హాజరు అవ్వాలి.

b) ఎంపికైన అభ్యర్థుల సేవలు నియామక రీజియన్ లో ఉపయోగించ బడును. అయితే అత్యవసర పరిస్థితి ల లో వారు ఇతర రీజియన్ లో కూడా పని చేయుటకు సంసిద్ధులై ఉండాలి.

c) ఎంపికైన అభ్యర్థులు డిపోలు కేటాయించునప్పుడు సదరు డిపో ల లో విధులకు హాజరగు ముందు రూ.100/- నాన్ జుడిషియల్ స్టాంప్ పేపర్ మీద అగ్రిమెంట్ వ్రాసి సదరు డిపో మేనేజర్ వారికి అంద చేయవలసి ఉంటుంది. అగ్రిమెంట్ లోని అన్ని నియమ నిబంధనలు పాటించ వలెను.

గమనిక: ఏ.పి.ఎస్.ఆర్.టి.సి వారు ఎలాంటి కారణము చూపకనే ఈ నియామకములను ఏ సమయం లో నైనా వాయిదా వేయుటకు/రద్దు చేయుటకు అవసరమైన మేరకు తగు చర్య తీసుకొనుటకు హక్కు కలిగి ఉన్నారు.

రీజినల్ మేనేజర్,

ఏ.పి.ఎస్.ఆర్.టి.సి.

గుంటూరు రీజియన్

దీని నకలు అన్ని డిపో కార్యాలయములందు నోటీసు బోర్డు నందు ప్రదర్శించుట కొరకు పంపడమైనది.